ఇంటింటికీ పథకాలను అందించాం

జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో ఎమ్మెల్యే రాచమల్లు

ప్రొద్దుటూరు : నాలుగేళ్ల వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వ హయాంలో ఇంటింటికి సంక్షేమ పథకాలను అందించామని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి పేర్కొన్నారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 40వ వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంక్షేమ పథకాలు పొందిన పలు ఇళ్లకు వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడారు. ×మా నమ్మకం నువ్వే జగనన్న¥ స్టిక్కర్‌ను ఎమ్మెల్యేనే స్వయంగా గోడకు అతికించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలకు పలు రకాల సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ప్రతి నెల వారికి ఆదాయం వస్తోందన్నారు. సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరించడంతోపాటు అర్హత ఉండి పథకాలు అందకపోతే వివరాలను సేకరించాలన్నారు. సాంకేతిక పరమైన సమస్యలను పరిష్కరించి అర్హులకు న్యాయం చేస్తామన్నారు. ఈ నెల 20వ తేదీ వరకు ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని చెప్పారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ అమలు చేయడంతో పాటు ఆరోగ్యశ్రీ పరిధిలో లేని వ్యాధులకు చికిత్స చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నిధులు మంజూరు చేస్తున్నామన్నారు.

ఇది అభివృద్ధి కాదా

గ్రామాల్లో ప్రభుత్వం సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్‌లు, గ్రంథాలయాలను నిర్మించిందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. ఇది అభివృద్ధి కాదా అని ఆయన ప్రశ్నించారు. ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలో దాదాపు రూ.600 కోట్లు అభివృద్ధి పనులు మంజూరయ్యాయని తెలిపారు. పేదల కోసం 24వేల ఇళ్లను నిర్మిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, ఎంపీపీ శేఖర్ యాదవ్, ఆప్కాబ్ చైర్‌పర్సన్ మల్లేల ఝాన్సీరాణి, పద్మశాలి కార్పొరేషన్ చైర్‌పర్సన్ జింకా విజయలక్ష్మి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, పట్టణ, గ్రామ సచివాలయాల కన్వీనర్ల ఇన్‌చార్జిలు కాకర్ల నాగేశ్వరరెడ్డి, పోసా భాస్కర్, కల్లూరు నాగేంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మార్తల ఓబుళరెడ్డి, రాజుపాళెం మండల కన్వీనర్ రాజారాంరెడ్డి, కౌన్సిలర్ రావులకొల్లు అరుణా నాగేంద్ర, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షులు కామిశెట్టి బాబు, కోనేటి సునంద, దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ రాగా నాగలక్ష్మి నరసింహారావు, రాజుపాళెం మండల వైస్ ఎంపీపీ ఎస్‌పి నారాయణరెడ్డి, రాజుపాళెం జెడ్పీటీసీ అంజనీకుమారి, మాజీ కౌన్సిలర్ శౌరి సుభాష్‌రెడ్డి పాల్గొన్నారు.



ప్రొద్దుటూరు : జగనన్నే మా భవిష్యత్ స్టిక్కర్లు ఇంటికి అంటిస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు

ప్రభుత్వం సాయంతోనే ఊపిరి పీల్చుకున్నాం

కరోనా ప్రభావం కారణంగా 2020 సంవత్సరంలో మగ్గం నేసే పరిస్థితి లేదు. తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నాం. తిండికి కూడా ఇబ్బందులు పడ్డాం. ఆ సమయంలో ముఖ్యమంత్రి జగనన్న వైఎస్సార్ నేతన్న నేస్తం పథకాన్ని ప్రవేశపెట్టి ఏడాదికి రూ.24వేలు చొప్పున మంజూరు చేశారు. ఆ డబ్బుతోనే ఊపిరి పీల్చుకున్నామని మున్సిపాలిటీ పరిధిలోని 40వ వార్డుకు చెందిన చేనేత కార్మికులు చెన్నా మోహన్ కుమార్, భాగ్యలక్ష్మి తెలిపారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి శుక్రవారం ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు పొందిన లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా చెన్నా మోహన్ కుమార్, భాగ్యలక్ష్మి దంపతులు మాట్లాడుతూ తమకు వైఎస్సార్ నేతన్న నేస్తం, జగనన్న అమ్మ ఒడి, వైఎస్సార్ ఆసరా పథకాలు వర్తించాయని వివరించారు. జగనన్న ఇల్లు కూడా మంజూరైందన్నారు. గత ప్రభుత్వంలో ఇంటికి దరఖాస్తు చేసినా రాలేదని తెలిపారు.

జగనన్నే మా భవిష్యత్తు

రాజుపాళెం : వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వంలో జరిగిన సంక్షేమం అభివృద్ధి ప్రజలకు వివరిస్తూ 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గుద్దేటి రాజారాంరెడ్డి తెలిపారు. మండలంలోని తొండలదిన్నెలో పార్టీ సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్ల ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సచివాలయ కన్వీనర్లు కొండారెడ్డి, రామచంద్రారెడ్డి, వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.



మల్లేపల్లెలో జగనన్నే మా భవిష్యత్ స్టిక్కర్లు ప్రదర్శిస్తున్న ఎంపీపీ వీరనారాయణ రెడ్డి

బ్రహ్మంగారిమఠం: జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం శుక్రవారం బి.మఠం మండలంలో ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి ప్రారంభించారు. మల్లేపల్లె, చౌదరవారిపల్లె, ముడుమాల, రేకులకుంట, డి.నేలటూరు పంచాయతీలలో సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, వలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు వివరించారు. సంతృప్తి పొందిన కుటుంబాలకు మా నమ్మకం నువ్వే జగన్ అనే స్టిక్కర్ అందించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల పార్టీ కన్వీనర్ మేకల రత్నకుమార్ యాదవ్, ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజలకు చేసిన మంచిని వివరిద్దాం

ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి

బద్వేలు అర్బన్ : గడిచిన నాలుగేళ్ళ కాలంలో ప్రజలకు ప్రభుత్వం చేసిన మంచిని, ప్రభుత్వం ద్వారా ప్రజలకు చేకూరిన లబ్ధిని వారికి వివరిస్తూ గృహసారధులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు ముందుకు సాగాలని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పిలుపునిచ్చారు. మున్సిపాలిటీ పరిధిలోని 7, 10, 26వ వార్డులలో శుక్రవారం నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి గత ప్రభుత్వ హయాంలో పాలన, ప్రస్తుత హయాంలో పాలన ఏవిధంగా ఉందో ప్రజలకు వివరించారు. వలంటీర్లతో పాటు సచివాలయ కన్వీనర్లు, మండల కన్వీనర్లు ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వం చేసిన మంచిని ప్రజలకు వివరిస్తారని తెలిపారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయ కర్త కె.రమణారెడ్డి, సగర కార్పొరేషన్ చైర్‌పర్సన్ రమణమ్మ, ఆయా కార్పొరేషన్ల డైరెక్టర్లు సుందర్‌రామిరెడ్డి, అల్లాబకాష్, మార్కెట్ కమిటీ చైర్మన్ పుత్తా లక్ష్మీదేవి, వైస్‌చైర్మన్ సుబ్బారెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్‌లు గోపాలస్వామి, సాయికృష్ణ, మున్సిపాలిటీ కన్వీనర్ యద్దారెడ్డి, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింగమాల వెంకటేశ్వర్లు, వార్డు ఇన్‌చార్జిలు, ఆయా వార్డుల కౌన్సిలర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, వలంటీర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



భావనారాయణనగర్‌లో ప్రభుత్వం చేసిన మంచిని ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్సీ గోవిందరెడ్డి

కలసపాడు : మండలంలోని బ్రాహ్మణపల్లె, కలసపాడు గ్రామాల్లో శుక్రవారం మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ నాయకులు అంకన గురివిరెడ్డి, సూదా రామకృష్ణారెడ్డి, సుదర్శన్‌లు ప్రారంభించారు. ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ జగనన్న అందించిన కరపత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బి.నారాయణయాదవ్, పురుషోత్తంరెడ్డి, గృహసారధుల మండల కన్వీనర్ చిత్తారాజశేఖర్‌రెడ్డి, పులివీరారెడ్డి, కాతా సుబ్బారెడ్డి, సర్పంచ్ శివలీల, వలంటీర్లు, గృహసారధులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు

– ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి



సంక్షేమ పథకాల గురించి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

దువ్వూరు : ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని గుడిపాడు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. గ్రామ ప్రజలు తమకు ఇళ్ల స్థలాలు, సిమెంటు రోడ్లు, పింఛన్లు అందించాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. ఎమ్మెల్యే స్పందిస్తూ అధికారులు వెంటనే ఈ సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారుడు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, జెడ్పీటీసీ మేరువ కృష్ణయ్య, సర్పంచ్ మాబు షరీఫ్, ఎంపీటీసీ గోపిరెడ్డి శ్రీనివాసులరెడ్డి, మాజీ జెడ్పీటీసీ గోపిరెడ్డి బాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు గురివిరెడ్డి, శ్రీనివాసులరెడ్డి, ఓబుళరెడ్డి, చిన్న, వెన్నపూస కొండారెడ్డి, సాంబశివారెడ్డి, ఎంపీడీఓ జగదీశ్వరరెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ధైర్యంగా ప్రజల వద్దకు వెళుతున్నాం



మైదుకూరులో విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

మైదుకూరు : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రజలకు మేలు చేసింది కాబట్టే 'గడప గడపకు మన ప్రభుత్వం', 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాల ద్వారా వారి ఇళ్ల వద్దకు ధైర్యంగా వెళుతున్నామని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి అన్నారు. మైదుకూరులో 5వ వార్డులో శుక్రవారం ఆయన వైఎస్సార్‌సీపీ నాయకులు, గృహ సారథులతో కలసి 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డులో ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి సీఎం వైఎస్ జగన్ అమలు చేస్తున్న పథకాలు వివరించారు. అనంతరం విలేకరులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ తాము ప్రజల వద్దకు వెళ్లినట్టుగా టీడీపీ వాళ్లు వెళ్లలేరన్నారు. అసలు టీడీపీ మేనిఫెస్టో ఎక్కడుందో చెప్పమనండి అంటూ సవాల్ విసిరారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు, కార్యక్రమాల ద్వారా ఒక గ్రామాన్ని, ప్రాంతాన్ని, రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోతున్నారని అన్నారు. 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన వస్తోందని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి తెలిపారు. చంద్రబాబు హయాంలో ఎంత మేలు జరిగింది, ఈ నాలుగేళ్లలో వైఎస్ జగన్ పాలనలో ఎంత మేలు జరిగిందో బేరీజు వేసుకోవాల్సిందిగా అడుగుతున్నామని వివరించారు. తమకు మేలు జరిగిందని ప్రజలు చెబితేనే వారి ఇళ్లకు స్టిక్కర్ అతికిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు కేపీ లింగన్న, మున్సిపల్ వైస్ చైర్మన్లు షరీఫ్, భరత్‌కుమార్‌రెడ్డి, 5వ వార్డు ఇన్‌చార్జి జమాల్, కూశెట్టి రాయుడు, కోఆప్షన్ సభ్యుడు ట్రాక్టర్ గౌస్, కౌన్సిలర్ వెంకటసుబ్బన్న, షౌకత్ ఆలీ, అక్బర్, ఖాదర్, వీరభద్రుడు, కందనూరు షరీఫ్, షాషా తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న డీఏలను ప్రకటించాలి

ప్రొద్దుటూరు : పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే ప్రకటించాలని ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరాజు యాదవ్ తెలిపారు. స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో శుక్రవారం నిర్వహించిన మండల స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ఎస్టీయూ ముందుంటుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు రామాంజనేయులు, గౌరవాధ్యక్షుడు శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి రామ్మోహన్, ప్రొద్దుటూరు పట్టణ గౌరవాధ్యక్షుడు హరి రామకృష్ణ పాల్గొన్నారు.

క్లుప్తంగా

వలంటీర్ మానవత్వం



వెంకటసుబ్బమ్మకు ఫించన్ అందచేస్తున్న వలంటీర్ కమల

ప్రొద్దుటూరు క్రైం : ప్రొద్దుటూరు మండలంలోని నాగాయపల్లె గ్రామ వలంటీర్ చింతల కమల తన మానవత్వాన్ని చాటుకున్నారు. 35 కిలోమీటర్ల దూరం వెళ్లి వెంకటసుబ్బమ్మ అనే వృద్ధురాలికి ఫించన్ అందచేసింది. సాకం వెంకటసుబ్బమ్మ అనే వృద్ధురాలు చెన్నంరాజుపల్లె సచివాలయ పరిధిలోని నాగాయపల్లె గ్రామంలో నివసిస్తోంది. అయితే ఆమెకు ఇటీవల ఆరోగ్యం సరిగా లేకపోవడంతో కమలాపురం మండలంలో ఉంటున్న తన కూతురు వద్దకు వెళ్లింది. నడవలేని స్థితిలో ఉన్న వృద్ధురాలు స్వగ్రామానికి రాలేక అక్కడే ఉండిపోయింది. విషయం తెలుసుకున్న నాగాయపల్లె వాలంటీర్ చింతల కమల శుక్రవారం సొంత ఖర్చులతో కమలాపురం మండలానికి వెళ్లి వెంకటసుబ్బమ్మకు ఫించన్ మొత్తం రూ.2750లు, అభయ హస్తంకు సంబంధించిన రూ. 500 నగదు కూడా అందచేసింది. మానవత్వంతో వ్యవహరించిన వలంటీర్‌ను అధికారులు అభినందించారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే



ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు : రంజాన్ మాసం పురస్కరించుకుని స్థానిక జామియ మసీదులో శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. జామియ మసీదు అభివృద్ధికి అన్ని రకాల చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. జామియ మసీదు కమిటీ సభ్యులు హిదాయత్, ముస్లిం మైనారిటీ నాయకుడు వడ్ల దాదాపీర్, కౌన్సిలర్లు వడ్ల ఖలీల్, కమాల్‌బాషా, జిలాన్, టౌన్ బ్యాంకు వైస్ చైర్మన్ అక్రమ్ గౌస్, అహ్మద్ హుసేన్, ముస్లిం సంఘం కార్యదర్శి ఫరీద్ బాషా, మాజీ కౌన్సిలర్ రఫిక్, కరీముల్లా, మార్కెట్ జాఫర్, సుభాన్ బాషా, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

నేడు పల్లవోలులో వైద్య శిబిరం

చాపాడు : మండలంలోని పల్లవోలు గ్రామంలో శనివారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల వైద్యాధికారి రాజేష్ కుమార్ తెలిపారు. గ్రామంలో ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించే వైద్య శిబిరంలో అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేస్తామన్నారు. ఇదే క్రమంలో ఇళ్లలో ఉండే దీర్ఘకాలిక రోగులకు వైద్య పరీక్షలు చేస్తామని వైద్యాధికారి తెలిపారు.

గడ్డి వాములు దగ్ధం

బ్రహ్మంగారిమఠం : మండలంలోని సోమిరెడ్డిపల్లె గ్రామంలో శుక్రవారం నాలుగు గడ్డి వాములు దగ్ధం కావడంతో రూ. లక్ష నష్టం వాటిల్లినట్లు బాధితులు తెలిపారు. యత్తపు వెంకటసుబ్బారెడ్డి, రమణారెడ్డి, తులసమ్మలు మాట్లాడుతూ మధ్యాహ్నం సమయంలో ఒక్కసారిగా గడ్డి వాముల నుంచి దట్టమైన పొగలు రావడంతో మంటలను ఆర్పేందుకు బద్వేల్ ఫైర్ స్టేషన్ అధికారులకు సమాచారం ఇచ్చామన్నారు. వారు వచ్చి మంటలను ఆర్పేసరికి నాలుగు గడ్డి వాములు పూర్తిగా కాలిపోయాయని తెలిపారు.

వైభవంగా హుస్సేన్‌వలి ఉరుసు



బండలాగుతున్న ఎద్దులు

దువ్వూరు : మండల పరిధిలోని మీర్జఖాన్‌పల్లె గ్రామంలో వెలసిన హుస్సేన్‌వలి ఉరుసును శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఉరుసు సందర్భంగా ఎద్దులకు బండలాగుడు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి తిలకించారు. మొదటి బహుమతి రూ.40వేలు కమలాపురం మండలం జంగంపల్లె గ్రామానికి చెందిన పుత్తా నాగసుబ్బారెడ్డి ఎద్దులు గెలుపొందగా, రెండో బహుమతి రూ.30వేలు ప్రొద్దుటూరు మండలం ఖాదర్‌బాద్ గ్రామానికి చెందిన సిద్ధారెడ్డి, నాగసుబ్బారెడ్డి ఎద్దులు గెలుపొందాయి. మూడో బహుమతి రూ.20వేలు మైదుకూరు మండలం పోతిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన వరలక్ష్మి ఎద్దులు, నాలుగో బహుమతి రూ.11వేలు వల్లూరు మండలం పెద్దపుత్త గ్రామానికి చెందిన పుత్తా వెంకటసుబ్బారెడ్డి ఎద్దులు గెలుపొందాయి. గెలుపొందిన ఎద్దుల యజమానులకు నిర్వాహకులు నగదు బహుమతులు అందించారు.

త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్‌కు కొత్త కళ

నూతన భవన సముదాయాన్ని ప్రారంభించిన అడిషనల్ ఎస్పీ, ఏఎస్పీ

ప్రొద్దుటూరు క్రైం : ప్రొద్దుటూరులోని త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో నిర్మించిన నూతన భవన సముదాయాన్ని అడిషనల్ ఎస్పీ తుషార్ డూడీ, ఏఎస్పీ ప్రేరణాకుమార్ శుక్రవారం ప్రారంభించారు. త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్ భవనాలు శిధిలావస్థకు చేరుకోవడంతో ఇటీవల అధికారులు కూల్చేశారు. వాటి స్థానంలో నూతన సీఐ, ఎస్‌ఐ చాంబర్లతో పాటు రిసెప్షన్ విభాగాలను ఏర్పాటు చేశారు. మైదానంలో కూడా వివిధ రకాల మొక్కలను నాటి ఆహ్లాదంగా తీర్చిదిద్దారు. రెండు చాంబర్లతో పాటు రిసెప్షన్ విభాగాలను అడిషనల్ ఎస్పీ, ఏఎస్పీలు ప్రారంభించారు. అలాగే స్టేషన్ ప్రాంగణంలో మొక్కలను నాటారు. సీఐలు నారాయణయాదవ్, ఇబ్రహీం, యుగంధర్, ఎస్‌ఐలు కృష్ణంరాజునాయక్, హైమావతి, తిమోతి, రాజగోపాల్, కౌన్సిలర్లు గరిశపాటి లక్ష్మీదేవి, వరికూటి ఓబుళరెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న అడిషనల్ ఎస్పీ, ఏఎస్పీ

అక్షరజ్ఞానంతో అభివృద్ధే లక్ష్యంగా పల్లెనిద్ర

ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దాసరి సువర్ణరాజు

ప్రొద్దుటూరు క్రైం : అక్షర జ్ఞానంతో అభివృద్ధే లక్ష్యంగా మాదిగల ఆత్మగౌరవ పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దాసరి సువర్ణరాజు తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఆయన ప్రొద్దుటూరుకు విచ్చేశారు. ముందుగా పాతబస్టాండులోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం కొర్రపాడు రోడ్డులోని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో 5 రోజుల పాటు పల్లెలన్నీ పర్యటించామన్నారు. మాదిగలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రతి గ్రామాన్ని తిరిగి వివరిస్తున్నామని చెప్పారు. మాదిగలు ఉన్నత శిఖరాలను చేరుకోవాలనే లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని పల్లెలను సందర్శిస్తున్నామని తెలిపారు. అనంతరం అమృతానగర్‌లోని 11వ వీధిలో పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కోలాప్రసాద్, వేకూరి విజయ్‌కుమార్, దూదేకుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పగిడేల దస్తగిరి, సంచార జాతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పసుపులేటి శివకృష్ణ, కొండయ్య, మారెయ్య, ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి అమ్మలదిన్నె సుధాకర్, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.



ర్యాలీలో మాట్లాడుతున్న ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దాసరి సువర్ణరాజు

శారీరక శ్రమతోనే ఆరోగ్యం



ర్యాలీ నిర్వహిస్తున్న ఆస్పత్రి అధికారులు, సిబ్బంది

ప్రొద్దుటూరు క్రైం : ఆహారపు అలవాట్లతో పాటు శారీరక శ్రమ చేయడం వల్ల మనం ఆరోగ్యంగా ఉండగలుగుతామని కల్లూరు పీహెచ్‌సీ వైద్యాధికారి బద్వేలి శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. ప్రపంచ ఆరోగ్య దినం సందర్భంగా శుక్రవారం సర్వోదయ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో బుడ్డాయపల్లె బీసీ బాలికల కళాశాల వసతి గృహంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ అందరికీ ఆరోగ్యం అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి దీని ప్రాముఖ్యత గురించి వివరించాలన్నారు. అనంతరం వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిర్డ్ సొసైటీ అధ్యక్షుడు ఎంవీ సుబ్బారెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు, సబ్ యూనిట్ అధికారి సాధు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కామనూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో..

ప్రపంచ ఆరోగ్య దినం సందర్భంగా కామనూరు పీహెచ్‌సీ పరిధిలోని గోపవరంలో డాక్టర్ హనీఫ్‌బాబా ఆధ్వర్యంలో వైద్యాధికారులు, సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. నడక, యోగా ప్రాముఖ్యత గురించి ప్రజలకు వివరించారు. హెల్త్ ఎడ్యుకేటర్ శోభారాణి, సూపర్‌వైజర్ వరప్రసాద్, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా చెన్నకేశవస్వామి రథోత్సవం



రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

బద్వేలు అర్బన్ : మున్సిపాలిటీ పరిధిలోని చెన్నంపల్లె గ్రామంలో శ్రీదేవి, భూదేవి సమేత ఆదిచెన్నకేశవస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం నిర్వహించిన స్వామి రథోత్సవం వైభవంగా జరిగింది. రథోత్సవంలో ఆలయ కమిటీ వారు భక్తుల సౌకర్యార్థం తాగునీటి వసతి, చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. అనంతరం భక్తుల దర్శనం కోసం స్వామివారిని రథంపై నుంచి కిందకు దించి గ్రామోత్సవం నిర్వహించారు.

బండలాగుడు పోటీలు

పోటీలను మున్సిపల్ చైర్మన్ వాకమళ్ళ రాజగోపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ పోటీల్లో మొదటి బహుమతిని చియ్యపాడు గ్రామానికి చెందిన అనూషరాణి వృషభాలు కైవసం చేసుకోగా వీరికి రూ.40,116లు, ద్వితీయ బహుమతిని గోపవరం మండలానికి చెందిన నెమలయ్య వృషభాలు రూ.20,116లు, తృతీయ బహుమతిని నంద్యాల జిల్లా రోళ్ళపాడు గ్రామానికి చెందిన ప్రభాకర్‌రెడ్డి వృషభాలు రూ.10,116లు బహుమతిగా అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ రంగారెడ్డి, నిర్వాహకులు సానపురెడ్డి మనోహర్‌రెడ్డి, ఆలయ బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

క్రీస్తుమార్గం అనుసరణీయం

ప్రొద్దుటూరు కల్చరల్ : గుడ్ ఫ్రైడేను పురస్కరించుకుని శుక్రవారం పట్టణంలోని పలు చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. స్థానిక మైదుకూరు రోడ్డులోని ఎస్‌పీజీ-1 చర్చిలో డీనరీ చైర్మన్ రెవరెండ్ అబ్రహం ప్రేమ్ చంద్ ప్రత్యేక ప్రార్థనలు చేసి దేవుని వాక్యాన్ని వినిపించారు. ఏసు క్రీస్తు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని సూచించారు. ప్రెస్బిటర్ జీవన్ బాబు, సెక్రటరీ యేసేపు, ట్రెజరర్ ఎస్.సెల్వరాజ్‌తోపాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

- గోకుల్ నగర్‌లోని ఎస్‌పీజీ-2 చర్చిలో రెవరెండ్ కె.రాజు గుడ్‌ఫ్రైడే సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రీస్తు శిలువపై ఉన్నప్పుడు మానవాళికోసం చెప్పిన 7 మాటలను వివరించారు. క్రైస్తవులు భక్తిగీతాలు ఆలపించారు.
- బొల్లవరంలోని ఆర్‌సీఎం చర్చిలో నిర్వహించిన ప్రార్థనల్లో రెవరెండ్ విజయబాబు మాట్లాడుతూ క్రీస్తు లోకానికి శాంతిదూతగా వచ్చారన్నారు సర్వమానవాళి పాపపరిహారార్థం తన ప్రాణాలను అర్పించారని వివరించారు. స్థానిక వైఎంఆర్ కాలనీలోని గోల్డన్ జూబ్లి చర్చి, ఎస్పీజీ-3, బేతనియాతో పాటు పలు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రైస్తవులు, విశ్వాసులు పాల్గొన్నారు.

రాజుపాళెం : మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం ఘనంగా గుడ్‌ఫ్రై డే వేడుకలను క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. తొండలదిన్నె, పగిడేల గ్రామంలోని కొంతమంది యువకులు వివిధ రకాల వేషధారణలు వేశారు. ఏసు శిలువను ఎత్తుకొని పలు వీధుల్లో తిరిగారు. మిగతా గ్రామాల్లోని చర్చిల్లో పాస్టర్లు సందేశం ఇచ్చారు. సాయంత్రం వేళల్లో పిల్లలకు ఆటలపోటీలు నిర్వహించారు.

ఘనంగా గుడ్ ఫ్రైడే

దువ్వూరు : మండల వ్యాప్తంగా గుడ్‌ఫ్రైడే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన దువ్వూరు, క్రీస్తురాజపురం, భీమునిపాడు, ఏకోపల్లె, పెద్దజొన్నవరం తదితర గ్రామాల్లో గుడ్ ఫ్రైడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. పెద్ద జొన్నవరం గ్రామంలో సీఎస్ఐ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ దానియల్ మాట్లాడుతూ క్రీస్తు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని తెలిపారు.

చాపాడు : ప్రతి ఒక్కరికీ దయ, క్షమా గుణం కలిగి ఉండాలని పాస్టర్ సాగర్ బాబు పేర్కొన్నారు. చాపాడులోని సీఎస్ఐ చర్చీ ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే పుర్కరించుకుని శుక్రవారం దళిత క్రైస్తవులు శిలువ యాగం నిర్వహించారు. మైదుకూరు-ప్రొద్దుటూరు జాతీయ రహదారిలోని యూనియన్ బ్యాంకు వద్ద నుంచి స్థానిక సీఎస్ఐ చర్చీ వరకూ శిలువ యాగం నిర్వహించారు. అనంతరం స్థానిక సీఎస్ఐ చర్చీలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం వరకూ ప్రార్థనలు చేశారు.

మైదుకూరు : మైదుకూరులో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. పట్టణంలోని ప్రార్థనా మందిరాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. స్థానిక పునీత జోజప్ప ప్రార్థనా మందిరం నిర్వాహకులు ఏసుక్రీస్తుకు శిలువ వేసిన సంఘటనను వేషధారణలతో పట్టణ వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు.

యేసుక్రీస్తు జీవితం అనుసరణీయం

బద్వేలు అర్బన్ : యేసుక్రీస్తు జీవితం అనుసరనీయమని, ప్రజల పాపాలను మోసి వారికి ఉత్తమ జీవితం అందించేందుకు ఆయన సాగించిన మార్గాన్ని కొనసాగించాలని ఆయా చర్చిల విచారణ గురువులు సందేశం ఇచ్చారు. శుక్రవారం గుడ్‌ఫ్రైడే సందర్భంగా పట్టణంలోని ఫాతిమా, సీఎస్ఐ, మదర్‌థెరిస్సా, బెతెస్థ, హోసన్నా, మార్తోమా, సుందరయ్య కాలనీ బ్లెస్సింగ్ ప్రార్థనా మందిరాలతో పాటు వీరపల్లె పంచాయతీ కొత్త చెరువులోని పురాతన ప్రార్థనా మందిరంలో క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాతిమా చర్చి సంఘస్తుల ఆధ్వర్యంలో స్థానిక మదర్‌థెరిస్సా చర్చి నుండి ఆర్‌సీఎం చర్చి వరకు పరిశుద్ధ శిలువమార్గం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా చర్చిల్లో జరిగిన ఊరేగింపులలో క్రైస్తవులు, భక్తి గీతాలు, దేవుని స్తోత్రాలతో ముందుకు సాగారు. ఆయా చర్చిలలో క్రైస్తవులకు విందు కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమాల్లో ఫాతిమా మాత, మదర్‌థెరిస్సా చర్చిల సహాయ గురువులు రమేష్, జోసెఫ్, సీఎస్ఐ చర్చి సహాయ గురువులు విద్యాకర్‌బాబు, సెక్రటరీ కిరన్‌ఎడ్వర్డ్, ట్రెజరర్ సునీల్‌కుమార్, కౌన్సిల్ మెంబర్ విజయకుమార్, దేవానందం తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో శిలువ యాత్ర

బ్రహ్మంగారిమఠం : బ్రహ్మంగారిమఠంలోని ఆర్‌సీఎం చర్చిలో గుడ్ ఫ్రైడేను పురస్కరించుకుని శుక్రవారం విచారణ గురువులు రెవరెండ్ ఫాదర్ బాకీ రవీంద్ర ఆధ్వర్యంలో శిలువ యాత్రను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. క్రీస్తు శిలువ యాత్ర ద్వారా క్రీస్తు సందేశాన్ని కళాకారులు వివరించారు. అనంతరం దివ్యబలి పూజ నిర్వహించారు. విశ్వాసులందరికి తోట్లపల్లె గ్రామస్తులు భోజన సదుపాయం కల్పించారు.

కలసపాడు : మండలంలోని క్రైస్తవులు శుక్రవారం గుడ్‌ఫ్రైడేను ఘనంగా జరుపుకున్నారు. స్థానిక పరిపేతురు పరిపౌలు చర్చి, పోరుమామిళ్లరోడ్డులోని ఆర్‌సీఎం చర్చి, చెన్నారెడ్డిపల్లె ఆర్సీఎం చర్చిలలో గురువారం రాత్రి క్రైస్తవులు ప్రార్థనలు చేశారు. శుక్రవారం పరిపేతురు పరిపౌలు చర్చిలో డీనరీ చైర్మన్ రెవ. సురేష్‌బాబు, ఆర్‌సీఎం చర్చిలో రెవ. ఫాదర్ జి.సుధాకర్‌లు భక్తులకు దైవసందేశాన్ని అందించారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విశ్వాసులు ఆర్‌సీఎం చర్చి వారు శిలువను మోస్తూ దైవవ్యాక్యాలు ప్రదర్శన చేశారు.

పోరుమామిళ్ల : స్థానిక ఆర్‌సీఎం చర్చిలో విచారణ గురువులు విజయభాస్కర్, అనిల్‌ల నేతృత్వంలో శుక్రవారం గుడ్‌ఫ్రైడేని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. యేసుప్రభు సిలువే తీర్పు నాటక ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. గిరినగర్ ఆర్‌సీఎంలో శిలువయాగం నిర్వహించారు.



చర్చిలో పాల్గొన్న క్రైస్తవులు (ఇన్‌సెట్) ఎస్పీజీ-1 చర్చిలో మాట్లాడుతున్న డీనరీ చైర్మన్ రెవరెండ్ అబ్రహం ప్రేమ్‌చంద్